RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 143 శుక్రవారం, మార్చి 21 2025, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి

7382966665

7382566600

# ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది

### బిల్డ్ నౌ పోర్టల్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్



**హైదరాబాద్,మార్చి20:** సీఎం పదవి చేపట్టడం కన్నా.. జడ్పీటీసీగా గెలిచినప్పుడే ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మొదటిసారిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన 'ప్రజాపాలనలో కొలువుల పండగ' కార్యక్రమంలో ఆయన పాల్గొని 'బిల్డ్ నౌ పోర్టల్'ను ప్రారంభించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో కారుణ్య నియామకాలకు సంబంధించి 922 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ... కారుణ్య నియామకాలు క్రమం తప్పకుం డా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. కారుణ్య నియామకాలు మీ హక్కు. గత ప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల మీరు పదేళ్లు నష్టపోయారు. జాబ్ క్యాలెండర్‌తో పాటుగా కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందే. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిది. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదు. పేదలు, బడుగుబలహీన వర్గాలవారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారు. నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చాం అని వివరించారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే భారాస ఓడిపోయింది.

మాకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు భారాసను ఓడించారు. కారుణ్య నియామకాలపై మాట్లాడే హక్కు భారాసకు లేదన్నారు. నిరుద్యోగుల బాధలు నాకు తెలుసు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్ పెట్టొద్దని ఆదేశాలిచ్చా. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు ఇచ్చాం. 30, 40 రోజుల్లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం. ఉద్యోగాలు ఇచ్చినా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదే సందర్భంలో విపక్షాల విమర్శలపై ధీటుగా స్పందించారు.

## చిరంజీవికి యూకె పార్లమెంట్ సన్మానం

### లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పుస్కారం అందచేత



**హైదరాబాద్,మార్చి20:** ప్రముఖ నటుడు చిరంజీవిని హౌస్ ఆఫ్ కామన్స్ యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించారు. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని ఆయనకు ప్రదానం చేశారు. నాలుగున్నర దశా బ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమా జానికి చేసిన సేవలకుగానూ చిరం జీవికి ఈ గౌరవం దక్కింది. యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందు మిశ్రా ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. పార్లమెంట్ సభ్యులు సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మాన్ తదితరులు పాల్గొన్నారు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు వైరల్ అవుతున్నాయి. గతేడాది.. చిరంజీవికి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు, ఏయన్నార్ జాతీయ పురస్కారం, ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా)- 'అవుట్ స్టాండింగ్ అఛీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా' గౌరవం దక్కిన సంగతి తెలిసిందే.

## బెట్టింగ్ యాప్స్‌లో కీలక పరిణామం

### టాలీవుడ్ ప్రముఖులపై కేసు నమోదు



**హైదరాబాద్,మార్చి20:** బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ యాప్‌లను ప్రమోట్ చేసిన వారిలో ఉన్న ప్రముఖ నటీనటులపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. నటీనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు సహా మొత్తం 25 మంది ఈ జాబితాలో ఉన్నారు. సినీ ప్రముఖుల జాబితాలో రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్ ఉన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లలో అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, వాసంతి కృష్ణన్, శోభా శెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్‌ఖాన్, విష్ణు ప్రియ, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, యాంకర్ శ్యామల, టేస్టీ తేజ, రీతూ చౌదరి, బండారు సుప్రీత ఉన్నారు. మియాపూర్ వాసి ప్రమోద్ శర్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దాదాపు 25 మందిపై సైబారాబాద్‌కి చెందిన మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసి యువతను చెడగొడుతున్నారని మియాపుర్‌కి చెందిన ప్రమోద్ శర్మ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

# నేటి నుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

## ఉదయం 9.30 నుంచి ప్రారంభం




**హైదరాబాద్,మార్చి20:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం మార్చి 21నుంచి ప్రారంభం కానున్నాయి. మార్చి 21న ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల మాదిరి పదో తరగతి పరీక్షలకు కూడా ఐదు నిమిషాలు గ్రేస్-టైం ఇస్తున్నట్లు- విద్యాశాఖ ప్రకటించింది. అంటే ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభంకానుండగా.. 9:35 వరకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తామని, ఆ తర్వాత వచ్చే విద్యార్థులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు తెలిపారు. ఇప్పటికే హాల్‌టికెట్లు విడుదల చేశామని, విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,650 సెంటర్లను ఏర్పాటు- చేశారు. మొత్తం 5, 09,403 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోతున్నట్టు- తెలిపారు. కాంపోజిట్ పేపర్లకు పరీక్షరాసేవారికి మాత్రం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:50 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామరి తెలిపారు. ఈ ఏడాది తొలిసారిగా పదో తరగతి విద్యార్థులకు 24 పేజీల బుక్‌లెట్‌ను ఇస్తున్నారు. విద్యార్థులు ఆ బుక్‌లెట్‌లోని పేజీల్లోనే ఆన్సర్లు రాయాల్సి ఉంటుంది. అడిషనల్ కావాలంటే కూడా ఇస్తారు. పేపర్లు లీకేజీని అరికట్టేందుకు ప్రశ్నపత్రాలపై మొదటి సారిగా క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తున్నారు. అలాగే తొలిసారిగా ఒక్కో పేపర్‌పై ఒక యూనిక్ నంబర్‌ను సైతం ముద్రిస్తున్నారు. ఈ యూనిక్ నంబర్ ప్రశ్నపత్రంలోని అన్ని పేజీలపై ఉంటుంది. ఇక సైన్స్‌లో భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పేపర్లకు పరీక్షలను వేర్వేరుగా రెండు రోజుల్లో నిర్వహిస్తారు. ఈ రెండు పరీక్షలను ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకే పరీక్ష జరుగుతుంది. గణితం పరీక్ష రోజున గ్రాఫ్ పేపర్ విడిగా ఇస్తారు.సీఎస్‌డీవో గదుల్లో సీసీ కెమెరాల నిఘాలోనే ప్రశ్నపత్రాల బండిట్స్ తెరుస్తారు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు, సందేహాలుంటే 040-23230942 అనే ఫోన్ నంబరుకు ఫోన్ చేసి చెప్పాలని, అందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామని అన్నారు.

## మిస్ వరల్డ్ 2025 పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యం

# ప్రీ ఈవెంట్ వేడుకల్లో మంత్రి జూపల్లి వెల్లడి



**హైదరాబాద్,మార్చి20:** హైదరాబాద్ మిస్ వరల్డ్ 2025 పోటీలకు ఆతిథ్యమిచ్చేందుకు సిద్ధమవుతోంది. మే 7 నుండి 31వ తేదీ వరకు జరగనున్న ఈ అంతర్జాతీయ అందాల పోటీల్లో సుమారు 140 దేశాలకు చెందిన అందాల భామలు పాల్గొనబోతున్నారు. తెలంగాణను అంతర్జాతీయంగా గుర్తింపును తెచ్చే ఈ వేదిక, రాష్ట్ర పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయనుంది. ఈ పోటీల సందర్భంగా, మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే అందాల భామలు మే నెలలో తెలంగాణలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించనున్నారు. తెలంగాణ సంస్కృతి, వారసత్వ సంపద, అభివృద్ధిని వీరు ప్రపంచానికి తెలియజేయనున్నారు. మిస్ వరల్డ్ పోటీలపై మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. మిస్ వరల్డ్ పోటీని హైదరాబాద్‌లో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు.ఈక్రమంలో బేగంపేట్ టూరిజం ప్లాజాలో గురువారం మిస్ వరల్డ్ పోటీలకు చెందిన ప్రీ ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, టీ-జీటీడీసీ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, టూరిజం సెక్రటరీ స్మితా సబర్వాల్, మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ జూలియా మోర్లీ, 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి అందాల భామలు వస్తారని తెలిపారు. ఇది మహిళా సాధికారతకు అద్దం పట్టే సంబరాలు అని, ప్రపంచ దేశాల నుంచి రాబోయే అతిథులకు తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసేందుకు ఇదొక గొప్ప అవకాశం అని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ ఇప్పటికే ధనిక నగరాల్లో ఒకటిగా పేరు తెచ్చుకుంది, ఈ పోటీలతో అంతర్జాతీయంగా మరింత గుర్తింపు పెరుగుతుందని అన్నారు. తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ప్రపంచ వేదికపై తక్కువగా ప్రాచుర్యం పొందింది. కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్‌తో మిస్ వరల్డ్ 2025 పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించేందుకు అవకాశం లభించింది.

## బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట


### జిహెచ్‌ఎంసి ఎన్నికల కేసు కొట్టివేత




**హైదరాబాద్,మార్చి20:** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గత జీహెచ్ఎంసీ ఎన్నికల ప్రచార సమయంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగించారనే ఆరోపణలపై సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయనపై ఛార్జ్‌షీట్ కూడా దాఖలైంది. అయితే, తగిన ఆధారాల్లేవన్న కారణంతో హైకోర్టు ఈ కేసును కొట్టివేసింది. జీహెచ్ఎంసీ ఎన్నికల సందర్భంగా బీజేపీ నాయకుడు బండి సంజయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని కొందరు వ్యక్తులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో స్పందించిన సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి, విచారణ అనంతరం ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారు. బండి సంజయ్‌పై నమోదైన కేసు హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా బండి సంజయ్ తరఫున న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. బండి సంజయ్ మత విద్వేషాలను రెచ్చగొట్టారని నిరూపించే ఆధారాలు లేవని న్యాయవాది వాదించారు. ఆధారాలు లేకుండా రాజకీయం చేయడానికి కేసు నమోదయ్యిందని కోర్టుకు వివరించారు. కేవలం రాజకీయ కారణాల రీత్యా ఈ కేసును పెట్టారని, న్యాయపరంగా దీని ఆధారభూతతను పరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

## బ్యాంకులకు వరుసగా నాలుగురోజులు సెలవులు

### యధావిధిగా ఆన్‌లైన్ సేవలు




**న్యూఢిల్లీ,మార్చి 20:** బ్యాంకులు వరుసగా నాలుగు రోజుల పాటు మూతపడ నున్నాయి. వారాంతంతో పాటు బ్యాంకుల సమ్మె ఇందుకు కారణం. వచ్చే వారం దేశవ్యాప్తంగా బ్యాంకులు సమ్మెబాట పట్టనున్నాయి. తమ డిమాండ్ల పరిష్కారం కోసం యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ సమ్మెకు పిలుపునిచ్చింది. మార్చి 23వ తేదీన అర్ధరాత్రి నుంచి మార్చి 25 వరకు సమ్మె కొనసాగనుంది. దీంతో ఆ రెండు రోజుల పాటు బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. డిమాండ్ల పరిష్కారం కోసం ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ తో జరిగిన చర్చలు విఫలమవడంతో యూఎఫ్‌బీయూ సమ్మెకు పిలుపునిచ్చింది . రెండు రోజుల పాటు బ్యాంకుల సమ్మెతో భారత ఆర్థిక రంగం స్తంభించిపోనుంది ఈ సమ్మెలో ప్రభుత్వ, ప్రైవేట్‌రంగ బ్యాంకులతో పాటు- ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకు సిబ్బంది కూడా పాల్గొననున్నారు. అయితే వచ్చే వారంలో బ్యాంకుల సమ్మె అయినప్పటికీ ముందు నుంచే అంటే మార్చి 22 నుంచే బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. మార్చి 22న నాల్గవ శనివారం, తరువాత ఆదివారం బ్యాంకులకు సెలవులు. ఆపై మార్చి 24, 25 సోమ, మంగళవారం బ్యాంకుల సమ్మె నేపథ్యంలో దాదాపు నాలుగు రోజుల పాటు- బ్యాంకు సేవలకు అంతరాయం కలుగనుంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

## హరీష్ రావు,మాజీ డిసిపి రాధాకిషన్ రావుల కేసు కొట్టివేత



**హైదరాబాద్,మార్చి20:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీష్ రావు , మాజీ డీసీపీ రాధాకిషన్ రావులకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఫోన్‌టాపింగ్ కేసులో ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫోన్ టాపింగ్ కేసు నమోదు అయ్యింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పోలీసులు. మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ డీసీప రాధాకిషన్ రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ఇప్పటికే వాదనలు ముగియగా.. ఈరోజు హైకోర్టు తీర్పు వెలువరించింది. ఫోన్ ట్యాపింగ్ కేసును కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయిన విషయం తెలిసిందే. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన రెండో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ తెలంగాణ హైకోర్టులో హరీష్ రావు, రాధాకిషన్‌రావు వేసిన పిటిషన్‌పై సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదుపై పంజాగుట్ట పోలీసులు చేసిన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేస్తూ న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఎఫ్ఐఆర్‌లో హరీష్‌రావుతో పాటు- రాధాకిషన్‌రావును నిందితులుగా చేర్చారు. ఇప్పటికే ఇరు వాదనలు పూర్తవడంతో తీర్పును వెలువరించింది న్యాయస్థానం. ఇద్దరిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. అధికారంలో ఉన్న సమయంలో తన ఫోన్‌ను ట్యాప్ చేసి.. తనను ఇబ్బందులకు గురిచేశారని.. వారి వల్ల తనకు ప్రాణహానీ ఉందంటూ రియల్‌ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ కొంతకాలం క్రితం మీడియాతో మాట్లాడారు. చక్రధర్ ఇచ్చిన సమాచారం, ఆయన ఇచ్చిన ఎవిడెన్స్‌ను ఆధారంగా చేసుకుని పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. కానీ అందులో సరైన ఆధారాలు లేవని హరీష్ రావు తరపు న్యాయవాది వాదనలు వినిపించారు.

# విద్యాసంస్థలలో ఆంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించాలి

**సిఐ కృష్ణమూర్తి**



**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 20 మార్చ్:**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రం లోని వేదశ్రీ డిగ్రీ కాలేజీ విద్యార్థులకు మత్తు పానీయాల వల్ల దుష్ప్రభావం పైన అవగాహన కల్పించిన సిఐ కృష్ణమూర్తి. జూన్ 26 లోపు ఆంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాములు నిర్వహించాలని ప్రిన్సిపాల్ బత్తిని ఆంజనేయులుకు తెలియజేశారు.ఆంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమాలలో క్విజ్, వ్యాసరచన, ఉపన్యాసాలు పోటీలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజలు 108 సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**కొండపాక మండల ప్రజలు 108 వాహన సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఉమ్మడి మెదక్ జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్, సిద్దిపేట జిల్లా 108 కోఆర్డినేటర్ హరి రామ కృష్ణ సూచించారు. మండలానికి పాత 108 వాహనం స్థానంలో నూతన 108 వాహనం ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. నూతనంగా మంజూరైన 108 వాహనాన్ని గురువారం సాయంత్రం దుద్దెడ శంభు లింగేశ్వర ఆలయం వద్ద సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలెట్ శ్రీనివాస్,రమేష్ పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ. ప్రభుత్వ ఆసుపత్రికి అత్యాధునిక సాంకేతిక పరికరాలతో వచ్చిన నూతన అంబులెన్స్ వాహనాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవా లని వాహన సేవలు అత్యవసర పరిస్థితుల్లో వచ్చిన వారికి రేయింబవళ్ళు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం



**నేరేడుచర్ల (మన ప్రజాప్రతిని దినపత్రిక):** నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి ఆధ్వర్యంలో ఈరోజు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పోస్ట్ ఆఫీస్ రోడ్ లో ఉన్న మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి డిస్టిక్ చైర్ పర్సన్ బట్టు మధు క్లబ్ పూర్వ కార్యదర్శి దొండపాటి అప్పిరెడ్డి మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులందరూ అల్లా దేవుని ఆశీస్సులు ఉండాలని మనమందరం ఐకమత్యంతో సమాజంలో సుఖశాంతులతో ఉండాలని అల్లా దేవుని మనందరిపై ఆశీస్సులు చూపించాలని కోరనైనది ఈ కార్యక్రమంలో లయన్ ఎం జె ఎఫ్ కట్ట శ్రీనివాస్ రెడ్డి క్లబ్ సభ్యులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి చిత్రం విశ్వనాథ్ చిలక రాజు శ్రీను సురకారపు వెంకన్న మూలగుండ్ల వెంకట్ రెడ్డి ఉప్పాల లక్ష్మారెడ్డి దొండపాటి భిక్షా రెడ్డి మరియు ముస్లిం పెద్దలు ఖాదర్ భాయ్ క్లబ్ కోశాధికారి ఎస్ కే యూసుఫ్ ఖాజావలి కాసిం సోహెల్ తదితరులు పాల్గొన్నారు

# సమయస్ఫూర్తితో పరీక్షలు రాయాలి

**ప్రముఖ సంఘ సేవకుడు, అయిత పరంజ్యోతి**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 21:** రాష్ట్రంలో చదివే పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి భయం లేకుండా, సమయస్ఫూర్తితో పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావాలని చేగుంట పట్టణ ప్రముఖ సంఘ సేవకుడు, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి పేర్కొన్నారు, ఈ సందర్భంగా పట్టణ కేంద్రం లో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజం, పాఠశాల తరగతి గదిలోనే రూపు దిద్దుకుంటదన్నరు తరగతి గదిలో సంవత్సరం అంత చదివిన విషయాన్ని సమయస్ఫూర్తితో పరీక్ష హాల్లో ప్రజెంటేషన్ చేయడం మీ ముందున్న కర్తవ్యం అని అన్నారు, కష్టపడి పరీక్షల్లో మంచిగా రాసి మీ తల్లిదండ్రులను, గురువులను, పట్టణాన్ని జిల్లా లో, రాష్ట్రంలో మంచి పేరు తేవాలని, అలాగే జిపిఎస్ 10 వచ్చిన వారికి తన వంతు సహకారంగా ప్రతి విద్యార్థికి 5000 రూపాయలు నగదు బహుమానం ఇస్తానని అన్నారు

# వెటర్నరీ అధికారుల ఆధ్వర్యంలో లే దూడల ప్రదర్శన..








**మనప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం:**20-3-2025 గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం పాయల్ సెంటర్ నందు పసుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లేదూడల ప్రదర్శన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వెటర్నరీ అధికారుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి మాట్లాడుతూ ఇది ఒక మంచి కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే వెటర్నరీ అధికారులను మీ వద్దకే పంపి పాడి పరిశ్రమను సమృద్ధిగా అభివృద్ధి చేసి దిగు స్థాయిలో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల వారికి ఆదాయ వనరుగా మార్చాలని ఆలోచనతో వారు అధికారులు ను మీ వద్దకు పంపి మెలకువలు నేర్పించి పాడి పరిశ్రమను అభివృద్ధి చేసి మిమ్మల్ని ఆర్థికంగా బలోపతం చేసే విధంగా కార్యక్రమాలను రూపకల్పన చేయడం జరిగింది అదేవిధంగా సబ్సిడీ రుణాలు అందించి మిమ్మల్ని ముందుకు తీసుకుపోవాలని ఆలోచనతో ఈరోజు మన మండలంలో కూడా 50 యూనిట్‌లను మంజూరు చేసిన ఘనత ఒక చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు గత ప్రభుత్వాలకు భిన్నంగా 2014 19 మధ్యలో కూడా ఎక్కువ మందికి సబ్సిడీ రుణాలు ఇచ్చి ప్రోత్సహించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వాన్ని చంద్రబాబు నాయుడు అన్నారు అదే విధంగా పాడి పరిశ్రమ సంబంధించిన విషయాలు అంతా కూడా ఈ రోజు జిల్లా నుంచి విచ్చేసిన అధికారులు మీకు అన్ని విధాల తెలియపరుస్తున్నారని అన్నారు అనంతరం లేదూడలు పెంచి పెద్దచేసిన ఆ యజమానులను ఎంపిక చేసి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పశు సమర్థకశాఖ వారు బహుమతులను అధికారులతో కలిసి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మైనార్ పున్నారావు జిల్లా పశు శాఖ అధికారికి డాక్టర్ రవికుమార్ డిఎల్‌డివో /డాక్టర్ బాలసుబ్రమణ్యం ఏడి డాక్టర్ జ్యోతి పాపనాయుడుపేట వెటర్నరీ డాక్టర్ హేమచంద్ర రెడ్డి ఏర్పేడు డాక్టర్ శిల్పా రెడ్డి వారి సిబ్బంది పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాదయాత్ర లో భాగంగా వెలికట్ట చౌరస్తాలో

## కాంగ్రెస్ శ్రేణులతో నర్సారెడ్డికి ఘన స్వాగతం పలికిన సురేందర్రావు

**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని తానై అనుక్షణం ప్రజల మధ్యలో కార్యకర్తలతో కలిసి ఉంటూ పని చేస్తున్న సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో మొదలుపెట్టిన పోరుబాటలో భాగంగా గురువారం రోజు సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆఫీస్ నుండి రాజ్ భవన్ వరకు పాదయాత్ర మొదలుపెట్టాడు. నియోజకవర్గం నుండి ఎన్నికైన మాజీ సీఎం, కేసీఆర్ ప్రజలకు అందుబాటులో లేకుండా పోవడాన్ని, ఎన్నికల్లో గెలిచాక ప్రజలను గాలికొదిలేసి కనపడకుండా పోవడం ఏంటని ప్రశ్నిస్తూ సాగుతున్న పాదయాత్ర



యాత్రలో భాగంగా వస్తున్న నర్సారెడ్డికి, మడుపు భూమ్ రెడ్డి

లతో పాటు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలకు దుద్దెడ, వెలికట్ట చౌరస్తాలో ఘన స్వాగతం పలికారు బూరుగుల సురేందర్రావు. ఎర్రటి ఎండని సైతం లెక్కచేయకుండా సాగుతున్న ఈ పాదయాత్రలో కుకునూరుపల్లి కొండపాక మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు, విరూపాక శ్రీనివాస్ రెడ్డి లతో పాటు, మాజీ ఎంపీపీ కనక రాములు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మంచాల చిన్న శ్రీనివాస్, దుద్దెడ తాజా మాజీ సర్పంచ్ మహాదేవ్, ఆరేపల్లి శ్రీనివాస్, తోకల కనకయ్య, సిద్ధులు, అఖిల్, కొండపాక ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ, పంజ చిరంజీవి, రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేపటి నుంచి వచ్చే నెల ఏప్రిల్ 04 వ తేది వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలు

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా :**సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా ఎస్పీ సిబ్బందికి సూచనలు చేశారు. విద్యార్థులు ఆందోళనకు గురికాకుండా పరీక్షలు బాగా రాయాలి.నరసింహ ఐపీఎస్, సూర్యాపేట జిల్లా ఎస్పీ. జిల్లాలో పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్



సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలి పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశాము.

పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సమయానికి చేరుకోవాలి. పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి నిషేధం

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య

**ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా.:**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి, తిరుమల పర్యటన సందర్భంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చేసిన ఏర్పాట్లను కమిషనర్ ఎన్.మౌర్య గురువారం పరిశీలించారు. మామిడికాయల మంది నుండి అలిపిరి వరకు పారిశుద్ధ్య పనులను, బారికేడ్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి తిరుపతి, తిరుమల పర్యటన సందర్భంగా ఎలాంటి చిన్న పొరపాట్లు కు తావులేకుండా ఆయా విభగలా అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు. గురువారం రాత్రి 9.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి



నుండి రోడ్డు మార్గాన తిరుమలకు వెళ్తారని ఆయా మార్గాల్లో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. రోడ్లపై న గుంతలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రోడ్లపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లు వంటి వాలి పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం తిరుగు ప్రయాణం అవుతారని, అప్పటి వరకు వారి వారికి కేటాయించిన విధులు చిత్తశుద్ధితో నిర్వహించాలని అధికారులకు సూచించారు. కమిషనర్ సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాం సుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి బాలాజి, డి.ఈ.లు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

# కళలు మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయి

**రాంబాబు సిఐ కొత్తకోట, డా. మురళీధర్ ప్రజా వైద్యశాల డైరెక్టర్**

**వనపర్తి జిల్లా 20 మన ప్రజా ప్రతినిధి:**కళలు విద్యార్థుల మానసిక వికాసానికి దోహదం చేస్తాయనీ కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాంబాబు, వనపర్తి ప్రజా వైద్యశాల డెరెక్టర్ డా.యల్.మురళీధర్ అన్నారు. బుధవారం రాత్రి పెబ్బేరు మండలం యాపర్ల జడ్పీ హై స్కూల్ లో జరిగిన 25వ వార్షికోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులకు కళలపై ఆసక్తిని పెంచాలని కళలు వారిలో ఏకాగ్రతను పెంచే ఆలోచనా శక్తిని పెంచుతాయని అన్నారు. అలాగే బాల్యం నుంచే పిల్లల్లో సంస్కారాన్ని నేర్పాలని తద్వారా వారు తమ భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దబడుతారని సూచించారు. పాఠశాల మౌలిక వసతుల కల్పన కోసం గ్రామస్తులు అందించిన చేయూతను అతిథులు కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వం పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్నం భోజనం, దుస్తులు, నోట్ బక్ లు. ఉచితంగా అందిస్తోందని పాఠశాలలను బలోపేతం చేసుకోవడంలో ప్రతి ఒక్కరూ సహరించాలని తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల పాదపూజ, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈనాటి కార్యక్రమంలో పెబ్బేరు ఎస్ ఐ.హరిప్రసాద్ రెడ్డి, డిసిఇబి సెక్రటరీ యస్.చంద్ర శేఖర్, ఎసిజిఇ గణేష్ కుమార్, ఎంఇఒలు జయరాములు, మద్దిలేటి, శ్రీనివాస్ గౌడ్, ఆర్ డి ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు చిన్నమ్మ థామస్ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు వరప్రసాద్ రావు, సూర శేఖర్, మహిపాల్ రెడ్డి, నరసింహ గౌడ్, ఈశ్వర్ రెడ్డి, మైనోద్దీన్ గ్రామస్తులు నరేందర్ రెడ్డి, స్వరాజ్యం బాబు, విక్రమ్ గౌడ్, ఆనంద్, బిచ్చమ్మ




తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద (144) సెక్షన్ 163 నాగరిక్ సురక్ష సంహిత అమలు: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

**పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు**

**మన ప్రజా ప్రతినిధి//నారాయణపేట మార్చి 20 :**నారాయణపేట జిల్లా వివిధ మండలాల్లో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 04 వరకు (144) సెక్షన్ 163 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత యాక్టు 2023) అమలులో వుంటుందని మరియు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. 7631 మంది విద్యార్థులకు జిల్లాలో 39 పరీక్షా కేంద్రాలలోపరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయా పరీక్ష కేంద్రాల వద్ద 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు,సమావేశాలు, ర్యాలీలకు,మైకులు, డిజేలతో ఉరేగింపులు,



దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపు లు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా (144) సెక్షన్ 163 నాగరిక్ సురక్ష సంహిత అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు పరీక్షలకు కంగారుగా వెళ్ళవద్దు, సమయానికి బయలుదేరాలి, రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ కోరారు.

# పెన్షన్ పెంపు కోసం బడ్జెట్లో నిధులేందుకు కేటాయించాలి

**2025-26 రాష్ట్ర బడ్జెట్లో వికలాంగులకు మొండి చెయ్యి**

**బడ్జెట్ సవరించి 5శాతం నిధులు కేటాయించాలి**

**మన ప్రజాప్రతినిధి// మద్దూరు మార్చి 20:** వికలాంగుల హక్కు జాతీయ వేదిక ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర బడ్జెట్ పత్రాల దగ్ధంరాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వికలాంగుల సంక్షేమనికి నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యనికి నిరసనగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నారాయణపేట జిల్ల అధ్యక్షులు రాధమ్మ ప్రధాన కార్యదర్శులు కే కాశప్ప , మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో వికలాంగుల అభివృద్ధి, సంక్షేమనికి పైసా కూడా కేటాయించలేదని అన్నారు.స్త్రీ, శిశు





సంక్షేమ శాఖలో అంతర్భాగంగా వికలాంగుల సంక్షేమ శాఖ చూపి నిధులు కేటాయించడం లేదు. ఇతర సంఘాలకు నిధులు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం 12 శాతం జనాభా ఉన్న వికలాంగుల సంక్షేమనికి నిధులేందుకు కేటాయించలేదని ప్రశ్నించారు.

2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆసరా పెన్షన్స్ పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బడ్జెట్లో పెన్షన్ పెంపు కోసం ఎందుకు నిధులు కేటాయించ లేదని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంగం కొత్తపల్లి మండలం అధ్యక్షులు వెంకటయ్య, టి రాములు,చెన్నప్ప, హనుమంతు, లక్ష్మమ్మ, మంగమ్మ, శకుంతల, చిట్టెమ్మ,నారెమ్మ, రవీంద్రమ్మ, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు

# జిల్లా విద్యాధికారి చేతులమీదుగా స్టెమ్ ల్యాబ్ ప్రారంభోత్సవం





**ప్రజా ప్రతినిధి ఏర్పేడు మండలం:** క్రై సంస్థ సహకారంతో ప్రగతి సంస్థ తిరుపతి వారి ఆధ్వర్యంలో ఏర్పేడు మండలం- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల- పల్లంలో స్టెమ్ ల్యాబ్ ను ప్రారంభించడం జరిగింది.పిల్లలలో సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ మరియు మ్యాథమెటిక్స్ పట్ల ఆసక్తి పెంచడమే లక్ష్యంగా వీటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ మాట్లాడుతూ ఏర్పేడు మరియు శ్రీకాళహస్తి మండలాలలోని గ్రామీణ ప్రాంతాలలో ఎస్సీ మరియు ఎస్టీ జనాభా అధికంగా ఉంది.ఈ పిల్లలు విద్యలో వెనకబడి ఉన్నారు. వీరిలో విద్య పట్ల ఆసక్తి పెంచడం కోసం ఒక్కొక స్కూల్ కి 7 లక్షలు రూపాయలు విలువ చేసే స్టెమ్ సెంటర్ ను ఏర్పాటు చేయడమైనది.వీటిని ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతాలలో ఉత్తీర్ణత శాతం పెరిగి డ్రాప్ అవుట్లు, బాల కార్మికులు మరియు బాల్యవివాహాలు తగ్గుతాయని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఎక్కువ మంది పిల్లలు సైన్స్ కోర్సుల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గురవరాజు పల్లి మరియు బివి పురం పాఠశాల సమస్యల గురించి డిఇఓ వివరించడం జరిగింది. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాధికారి ఎన్.వి.కె.కుమార్ మాట్లాడుతూ స్టెమ్ ల్యాబ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బడిబయటి పిల్లలు, బాలకార్మికులు, బాల్య వివాహాలను నిర్మూలించడానికి ప్రగతి సంస్థ కృషి చేస్తోందని, ఏర్పేడు మండలంలోని అనేక పాఠశాలలు, అంగన్వాడీ లకు విలువైన సేవలు అందిస్తున్నారని తెలియజేసారు. ప్రధానోపాధ్యాయులు- ఆనంద్ గారు మాట్లాడుతూ పిల్లలు మామూలుగా చదివి నేర్చుకోవడం కంటే ప్రయోగాత్మకంగా కళ్ళతో చూసి నేర్చుకున్న వాటిని ఎక్కువ కాలం గుర్తుంచుకుంటారు, అలాగే ఎక్కువ ప్రభావం పిల్లల మీద ఉంటుంది, ఇటువంటి ప్రయోగాత్మక బోధనకు ఉపయోగకరమైన స్టెమ్ ల్యాబ్ను అందించిన మా పాఠశాలకు అందించినందుకు బ్రాడ్కామ్, క్రై - బెంగుళూరు మరియు ప్రగతి సంస్థలకు ధన్యవాదాలు అని అన్నారు. ఏర్పేడు మండలం ఎంఈఓ- ప్రేమలత మాట్లాడుతూ ప్రగతి సంస్థ వారు మన మండలంలో ఏర్పాటుచేసిన నాల్గవ ల్యాబ్ ఇది అని అన్నారు. వారి సేవలు మరువలేనివి అని ఈ సందర్భంగా తెలియజేశారు. పాఠశాల సైన్స్, మ్యాథ్స్ ఉపాధ్యాయులు స్మార్ట్ సర్క్యూట్స్ ఇన్నోవేషన్, న్యూటన్ నియమాలు, శరీర భాగాలు మొదలగు ప్రయోగాలను పిల్లలకు వివరించారు. అనంతరం సైన్స్ లో ప్రతిభ కనబరిచిన పిల్లలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమములో ప్రగతి సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కె.నారాయణ, స్థానిక నాయకులు రాజ్ కుమార్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మమత, ఏర్పేడు మండల కోఆర్డినేటర్ శిరీష, శ్రీకాళహస్తి మండల కోఆర్డినేటర్ ప్రభాకర్, రేణిగుంట మండల కోఆర్డినేటర్ జయలక్ష్మి, పాపా నాయుడుపేట క్లస్టర్ కోఆర్డినేటర్ బోస్, సిబ్బంది వెంకటేష్, మురగయ్య, రామచంద్ర, సురేష్, రాజేశ్వరి, సుమలత, పిల్లలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం తోనే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని..






**యువతేజం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కరీముల్లా అన్నారు.......**

**మనప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం.:**ఏర్పేడు మండలం పోతుమానుగుంట మరియు పోతుమానుగుంట ఎస్టి కాలనీలోని నిరుపేదలైన పేద విద్యార్థులకు యువతేజం ట్రస్ట్ వారిచే పౌష్టికాహారం కిట్లను గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా యువ తేజ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కరిముల్లా మాట్లాడుతూ ది శందాసాని ఫౌండేషన్ హాంకాంగ్ వారి ఆర్థిక సహాయంతో పేద పిల్లలకు చదువుతోపాటు ఆరోగ్యం ఉంటేనే రాణిస్తారని 30 మంది పేద విద్యార్థులను గుర్తించి వారికి పౌష్టిక ఆహారం తిట్లు పంపిణీ చేశారు. ఈ కిట్ లో ఎండు ఖర్జూర,ఎండు ద్రాక్ష,రాగి పిండి,శనిగుంట,బూరుగుంట్లు,రాగి బిస్కెట్స్,బిస్కెట్స్ బిస్కెట్స్ విత్ కాజు, నువ్వులుంటా, టాటా గ్లూకోస్,ఆపిల్స్,దానిమ్మ,అరటి పండ్లు, అందించారు. కౌశిక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకుంటే కిషోర్ బాలికలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ ప్రజాప్రతి ట్రస్ట్ కోఆర్డినేటర్ శ్రీ లక్ష్మీనరసింహ చారిటేబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు శైలజ,మరియుపద్మజా,యువతేజం ట్రస్ట్ అధ్యక్షులు సంపత్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జోగేంద్ర,సోషల్ మీడియా ఇంచార్జ్ మహేష్ కృష్ణ, వాలంటరీలుపాల్గొన్నారు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.తమ పిల్లలకు పౌష్టికాహారం తిట్లు పంపిణీ చేసినందుకు దాతలకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఒకే దేశం.. ఒకే ఎన్నిక'పై కొమరవెల్లి లో బిజెపి విస్తృత ప్రచారం






**మనప్రజాప్రతినిధి//కొమురవెల్లి:** కొమురవెల్లి మండల కేంద్రంలో నిర్వహించిన బిజెపి ముఖ్య సమావేశనికి అతిథిగా జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు బెజడి బీరప్ప మరియు అసెంబ్లీ కన్వీనర్ దండాల లక్ష్మారెడ్డి రావడం జరిగింది ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు వేర్వేరుగా జరుగడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ఆర్థికంగా కూడా దేశ ప్రగతి కుంటుపడుతుందన్నారు. కార్యకర్తలు ఈ బిల్లు ప్రాముఖ్యతను పోలింగ్ బూత్ ల వారీగా ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రణాళికలను రూపొందించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ ఆకుల పాండు సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, బిక్షపతిరెడ్డి, సిద్దిపేట జిల్లా గీత సేల్ కన్వీనర్ గనబోయిన శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సమయస్ఫూర్తితో పరీక్షలు రాయాలి

**బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు తాజా మాజీ సర్పంచ్**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 21:** రాష్ట్రంలో చదివే పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి భయం లేకుండా, సమయస్ఫూర్తితో పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావాలని చందాయిపెట్ తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు పేర్కొన్నారు ఈ సందర్భంగా స్వర్ణలత భాగ్యరాజు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజం, పాఠశాల తరగతి గదిలోనే రూపు దిద్దుకుంటదన్నరు తరగతి గదిలో సంవత్సరం అంత చదివిన విషయాన్ని సమయస్ఫూర్తితో పరీక్ష హాల్లో ప్రజెంటేషన్ చేయడం మీ ముందున్న కర్తవ్యం అని అన్నారు, కష్టపడి పరీక్షల్లో మంచిగా రాసి మీ తల్లిదండ్రులను, గురువులను, గ్రామాన్ని మంచి పేరు తేవాలని అన్నారు

# సాంస్కృతిక సారథి

**సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్**



**మనప్రజాప్రతినిధి/తేదీ 20 3 2025 గురువారం:** తిరుమలగిరి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు శుభవార్త చెప్పింది సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ స్కీం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తుంది రాజీవ్ యువ వికాసం కింద అర్హులైన వారికి నాలుగు లక్షల రూపాయలు ఇవ్వనుంది ఎస్సీ. ఎస్టి. బిసి. మైనారిటీ వర్గాలకు చెందిన వారు ఈ స్కీం కోసం ఆన్లైన్ ద్వారా మార్చి 17 తారీకు నుండి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు అర్హులైన వారికి 60% నుంచి 80%శాతం సబ్సిడీ వర్తిస్తుంది అని మామిడాల గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాల సమావేశంలో సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ సమావేశంలో మాట్లాడినారు అదేవిధంగా వేసవికాలంలో ఎండ తీవ్రత పైన పరిసరాల పరిశుభ్రత పైన ప్రజలకు కళారూపాల ద్వారా వివరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు.. ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్. వెన్నెల నాగరాజు. మాగి శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరి పంగి రాధ. నెమ్మాది స్రవంతి. పోతరాజు శిరీష. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ






**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 20:**చేగుంట మండలం చందాయి పేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గ్రామీణ సాక్షరత్ మిషన్, భారత్ సర్కార్ వారి సహాయంతో పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న 20 మంది విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ మాట్లాడుతూ మా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వపరంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతల బట్టలు, నాణ్యమైన విద్య, తదితర సదుపాయాలను పొందవచ్చు అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ , సీనియర్ ఉపాధ్యాయురాలు ఊర్మిళ, నరేష్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శిలా వీరమణి తదితరులు పాల్గొన్నారు

# మర్మాముల గ్రామంలో ఎన్నారై నిషికాంత్ రెడ్డి దాతృత్వం





**మనప్రజాప్రతినిధి//మద్దూర్:**సిద్ది పేట జిల్లా మద్దూర్ మండలం మర్మాముల గ్రామ ఎన్ఆర్ఐ ఇప్ప నిషికాంత్ రెడ్డి దాతృత్వం. తన గ్రామస్తులకు గత సంవత్సరం అతనికి వచ్చిన రైతుబంధు నిధులు లక్ష రూపాయలు గ్రామంలో ఏదో ఒక అభివృద్ధి పనికి వాడడానికి గతంలో అతను హామీ ఇవ్వడం జరిగింది. ఇప్పుడు నెలకొన్న నీటి ఎద్దడి కారణంగా గ్రామంలో ఇంటింటికి నీటి సరఫరా తక్కువగా అవుతుందని అతని దృష్టికి వచ్చింది. ఈ సమస్యను ఎంతో కొంత తీర్చాలని ఉద్దేశంతో పల్లె ప్రకృతి వనం దగ్గర ఉన్న గ్రామ పంచాయతీ బోరును ఉపయోగంలోకి తేవాలనుకున్నారు. తదనుగుణంగా ఆ బోరులో కొత్త మోటార్ పంప్ మరియు ఐరన్ పైపులు ఈరోజు వేయడం జరిగింది, అలాగే ఆ బోరు నుంచి గ్రామపంచాయతీ ట్యాంకు వరకు కొత్త పీవీసి పైప్ లైన్ వేయడం జరిగింది. దీనికి సుమారుగా ఒక లక్ష ముప్పై వేల రూపాయలు ఖర్చు చేశారు. దీనివల్ల గ్రామంలో నిత్యావసరాలకు వాడుకునే నీటి ఎద్దడి సమస్యకు పరిష్కారం ఈరోజుతో సర్దుబాటు అయింది. దీనికి మర్మాముల గ్రామస్తులు అందరూ నిషికాంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# రావూరి ను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత ఏపూరి



**వేంసూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 20:** వేంసూరు,మార్చి20,మన ప్రజాప్రతినిధి న్యూస్:– వేంసూరు మండల పరిధిలోని అడసర్లపాడు గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు, బి.ఆర్.ఎస్. ఎస్సీ సెల్ నేత రావూరి శ్రీనివాసరావు ఇటీవల కల్లూరు మండల శివారులో రోడ్డు ప్రమాదంకు గురి అయ్యారు.రావూరి కాలుకు గాయమవడంతో ఆర్థోపెడిక్ వైద్యులు శస్త్రచికిత్స చేయగా ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు.అట్టి విషయాన్ని తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు కలపాల యేసు, కనకపుడి రవి, మండల నాయకులు,సాధు శ్రీను,కోటమర్తి బాలస్వామి,జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు,మరాఠి రాము లు,కోట వెంకటేశ్వరావు,ఆరెంపుల సాంబయ్య లు రావూరి ను పరామర్శించి యోగ క్షేమా లు అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలంటే విశ్రాంతితోనే సాధ్యమవుతుందని సూచించారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 20:**చేగుంట మండలం చందాయి పేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గ్రామీణ సాక్షరత్ మిషన్, భారత్ సర్కార్ వారి సహాయంతో పాఠశాల లో ఒకటవ తరగతి చదువుతున్న 20 మంది విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ మాట్లాడుతూ మా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వపరంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతల బట్టలు, నాణ్యమైన విద్య, తదితర సదుపాయాలను పొందవచ్చు అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ , సీనియర్ ఉపాధ్యాయురాలు ఊర్మిళ, నరేష్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శిలా వీరమణి తదితరులు పాల్గొన్నారు

# వేసవిలో.. ఉదయం వీటిని టిఫిన్‌గా తీసుకోండి.. అదిరిపోద్ది

వేసవి వచ్చిందంటే.. అనారోగ్య సమస్యలు అధికమవుతాయి. ఈ నేపథ్యంలో ఉదయం టిఫిన్‌గా వీటిని తీసుకోవడం వల్ల మేలు జరుగుతోందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.వేసవి కాలం కంటే.. ముందే ఎండలు వచ్చేశాయి. ఎండలు సైతం మండిపోతున్నాయి. మార్చి మాసంలోనే ఈ విధంగా ఎండలు ఉంటే.. ఏప్రిల్, మే మాసాల్లో పరిస్థితి తలచుకుంటే ఓ విధమైన ఆందోళన కలుగుతోంది. అలాంటి వేళ అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు అధికంగా ఉన్నాయి. దీంతో ఆహారాన్ని సైతం ఎంపిక చేసుకొని.. వాటిని తీసుకోవాల్సి ఉంది. అది కూడా తెలిక జీర్ణమయ్యే ఆహారం తీసుకుంటే మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మరోవైపు వేసవి కాలంలో దాహం కూడా తీవ్రంగా ఉంటుంది. దీంతో నూనెతో తయారు చేసిన పదార్థాలకు సాధ్యమైనంత దూరంగా ఉండడం మేలని వారు సూచిస్తున్నారు. వేసవిలో ఉదయం పూట టిఫిన్‌గా వీటిని తీసుకోమని వారు పేర్కొంటున్నారు.

ఇడ్లీ సాంబారు:మినపపప్పుతో తయారు చేసే ఇడ్లీలో ప్రోబయోటిక్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆరోగ్యాన్ని సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. అలాగే జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఇక కంది పప్పుతో చేసిన సాంబార్ తీసుకోవాల్సి ఉంది. ఇందులో పలు రకాల కూరగాయాలతోపాటు కొత్తిమీర, కరివేపాకు వేస్తారు. ఇది శరీర ఆరోగ్యంతోపాటు జీర్ణక్రియకు సైతం దోహదపడుతోంది.

పెసరపప్పు:పెసరపప్పుతో తయారు చేసిన అట్లు తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతోంది. వీటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఇవి త్వరగా జీర్ణమవుతోంది. వీటిలో కూరగాయలను తరిగి అట్లులో వేసుకోవడం వల్ల రుచికరంగా ఉండడమే కాకుండా.. ఆరోగ్యానికి సైతం మేలు చేస్తుంది.

రాగి జావా:మానవ శరీరానికి అత్యంత మేలు చేసే ఆహారం ఏదైనా ఉందంటే.. అవి రాగులు మాత్రమే. వీటిలో కాల్షియం అధికంగా ఉంటుంది. ఇవి సులభంగా జీర్ణం కావడమే కాకుండా.. పేగుల్లోని ఆహార పదార్థాల కదలికను సులుభతరం చేస్తుంది. అంతేకాదు.. వీటిలో ఫైబర్ శాతం అత్యధికంగా ఉంటుంది. అలాగే పేగుల్లో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను సైతం పెరిగేలా చేస్తుంది. తద్వారా పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తోంది. అలాగే కడుపు ఉబ్బరాన్ని నియంత్రిస్తుంది.

కూరగాయలతో చేసిన ఉప్మా:బొంబాయి రవ్వతో చేసిన ఉప్మా సైతం త్వరగా జీర్ణమవుతోంది. వీటిలో కూరగాయాలు.. క్యారెట్, బీన్స్, బఠానీలు వేసి తయారు చేసుకోవడం వల్ల శరీరానికి బలాన్ని ఇస్తాయి. అంతేకాకుండా.. ఇవి ప్రోబయోటిక్స్ అందిస్తాయి. ఇది పేగుల్లో ఆరోగ్యకరమైన బ్యాక్టిరియా వృద్ధికి దోహదపడుతోంది.

పెరుగుతో అటుకులు:త్వరగా జీర్ణమయ్యే ఆహార పదార్థాల్లో అటుకులు ఒకటి. ఇవి చాలా త్వరగా జీర్ణమవుతాయి. వీటిని పెరుగుతో కలిసి తీసుకున్నా.. శరీరానికి అత్యధిక పోషకాలను అందుతాయి. అటుకులు, పెరుగు కలిపి తీసుకోవడం వల్ల.. ఫైబర్ అందుతోంది. అలాగే కడుపు ఉబ్బరాన్ని సైతం నియంత్రిస్తోంది.

# ఒక్క కారు తయారు కావడానికి ఎన్ని లక్షల నీళ్లు అవసరమో తెలుసా..?

కారు తయారీ అనేది క్లిష్టమైన ప్రక్రియ, ఇది డిజైన్, ఇంజనీరింగ్, తయారీ మరియు అసెంబ్లీతో సహా అనేక దశలను కలిగి ఉంటుంది. ఇక్కడ కారు తయారీ ప్రక్రియ యొక్క అవలోకనం ఉంది. అయితే కారు తయారు కావడానికి నీళ్లు కూడా ప్రధాన పాత్ర పోషిస్తుందనే విషయం చాలా తక్కువ మందికి తెలుసు.ఒక కారు తయారీలో నీటి వినియోగం అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. వీటిలో కారు రకం, తయారీ ప్రక్రియ, ఉపయోగించే పదార్థాలు, మరియు తయారీదారు యొక్క పద్ధతులు ముఖ్యమైనవి.సాధారణంగా, ఒక కారు తయారీకి సుమారు 40,000 గ్యాలన్లు (సుమారు 151,416 లీటర్లు) నీరు అవసరమవుతుంది. ఈ నీరు వివిధ దశలలో ఉపయోగించబడుతుంది.వీటిలోలోహాలను వేడి చేయడానికి, చల్లబరచడానికి మరియు శుభ్రపరచడానికి నీరు అవసరం.

# సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల యందు ప్రపంచ నీటి దినోత్సవం





**(వరల్డ్ వాటర్ డే) 2025**

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**66 వ డివిజన్ కేంద్రం లోని సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల హసన్ పర్తి యందు ప్రపంచ నీటి దినోత్సవం హిమానీనదాల పరిరక్షణ పురస్కరించుకొని నీటి సంరక్షణ పై అవగాహన కార్యక్రమమును పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సకల చరాచర జీవకోటికి ప్రాణాధారం నీరు. నీరు లేక జీవకోటి మనుగడ లేదు. ప్రతి ప్రాణి జీవించడానికి పరి శుభ్రమైన నీరు అవసరం. ప్రతి వ్యక్తి ప్రతి రోజు ఐదు లీటర్ల నీరు త్రాగడానికి వ్యక్తిగత అవసరాలకు 50 లీటర్లు ఇంటి అవసరాలకు 200 లీటర్ల నీరు కావాలి. ప్రస్తుతం 25% మందికి పరి శుభ్రమైన నీరు లభించక ప్రతి సంవత్సరము 14 లక్షల మంది మరణించడం జరుగు తున్నది. 2050 సంవత్సరం వరకు 55 శాతం మందికి పరి శుభ్రమైన నీరు లభించని పరిస్థితి ఏర్పడుతుందని ఐక్య రాజ్య సమితి నివేదికలు తెలియజేస్తున్నాయి. నిత్య జీవితంలో ఇంతటి ప్రధానమైన నీటిని రాబోయే తరాలకు అందించాలంటే మనం ప్రతి నీటి బొట్టును పొదుపుగా వాడుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఎందుకంటే భూమిపై డెబ్బై శాతం నీరు ఉన్నప్పటికీ దానిలో 20 శాతం మాత్రమే మంచినీరు చెరువులు బావులు నదుల ద్వారా మనకు లభిస్తున్నది. పెరుగుతున్న జనాభా అవసరాలకు ఈ నీరు సరిపోవడం లేదు. అంతే కాకుండా మారుతున్న జీవనశైలి పెరుగు తున్న కాలుష్యము ఉష్ణోగ్రతలు వాతావరణం లో పెరిగి భూమి లోపల నీటిని పీల్చి వేస్తున్నాయి. తద్వారా భూగర్భ జలాలు అంతరించి పోతున్నాయి.ఈ వాతావరణ కాలు ష్యం వలన రాను రాను వర్షాలు కురియక నీటి ఎద్దడి తీవ్రమ య్యే పరిస్థితిలు ఏర్పడుతున్నాయి. కాబట్టి ప్రకృతి సిద్ధమైన నీటిని వృధా చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉన్నది. మనకు పరిశుభ్రమైన నీరు దొరకడం లేదు మనము ఫిల్టర్ చేయబడిన క్యాన్లు బాటిల్ నీటిపై ఎక్కువగా ఆధారపడడం జరుగుతున్నది. ఈ విషయమును తీవ్రంగా తీసుకుని నీటిని చుక్క చుక్కగా పొదుపు చేసి భావి తరాలకు అందించ వలసిన బాధ్యత ఉంది నీటిని ఈ రకంగా పొదుపు చేయవచ్చు 1) నల్లాల నుండి నీరు కారి పోకుండా తగు జాగ్రత్తలు ఎప్పటికప్పుడు తీసుకోవాలి ఇంట్లో అవసరాలకు నీటిని పొదుపుగా వాడుకోవాలి. 2) మనం కాళ్లు చేతులు కడిగిన నీళ్లను బట్టలు ఉతికిన నీళ్లను పెరటి లోని చెట్లకు మళ్ళించాలి. 3) వాన నీటిని సంరక్షించుటకు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలి. 4) మనము పళ్ళు తోముకున్నప్పుడు స్నానం చేసినప్పుడు షవర్లను వాడకుండా బకెట్లను ఉపయోగించాలి. 5) వాన నీటిని చెరువుల లోకి కాలువల లోకి మళ్ళించాలి. 6) మన పరిసరాలను పరి శుభ్రంగా ఉంచు కోవడం ద్వారా పరి శుభ్రమైన నీరు మనకు లభిస్తుంది. గత 30 సంవత్సరములు గా పర్యావరణ మిత్ర యూనిట్ ఎన్ జి సి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము మార్చి 22 ను ప్రపంచ జల సంరక్షణ దినంగా పాటించడం జరుగు తున్నదనీ తెలిపారు. అనంతరము విద్యార్థులు ఉపాధ్యాయులచే త్రాగునీరు సాగునీరు జీవనానికి మారుపేరు జల సంరక్షణ ప్రకృతి రక్షణ నీటిని కాపాడుకుందాం అని ప్రతిజ్ఞ చేయించడం జరిగినది అనంతరము నీటి సంరక్షణకై అవగాహన కల్పించుటకు మరియు ప్రజలకు చైతన్యం కలిగించుటకు కర పత్రములు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు జూపాక నాగరాజు ఏ వెంకట్ ఈ ప్రవీణ్ అచ్యుత్ రెడ్డి పి వెంకటేశ్వర్లు వై అరుణ సిహెచ్ సంధ్య సిహెచ్ సుచిత్ర జి సంధ్య సరిత లావణ్య రాధాకుమారి భవాని సబిహా మౌనిక దేవిక ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# మన అగ్రిటెక్ ను సందర్శించిన కలెక్టర్



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**వరంగల్ ఏను మాముల మార్కెట్ లో ఆధునిక వ్యవసాయ పరికరాలతో నెలకొల్ప బడిన మన అగ్రిటెక్ సంస్థను గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద సందర్శించారు. మన అగ్రిటెక్ లో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రోన్ స్ప్రేయర్ ను కలెక్టర్ సత్య శారద, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యి డ్రోన్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మన అగ్రిటెక్ లో ఏర్పాటు చేసిన ఒక్కో స్టాల్స్ ను కలెక్టర్ వీక్షించారు ఈ సందర్భంగా సంస్థ అధినేత పాషికంటి రమేష్ స్టాల్స్ లో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలను కలెక్టర్ కు వివరించారు. నూతనంగా ఆవిష్కరించిన డ్రోన్ ప్రత్యేకతలను వివరిస్తూ ఆధునిక వ్యవసాయంలో రైతులకు మన అగ్రిటెక్ ద్వారా గత 8 సంవత్సరాలుగా అందిస్తున్న సేవలను ఛాయా చిత్రాల ద్వారా కలెక్టర్ కు వివరించారు. మునుముందు తాము అందిస్తున్న ఆధునిక వ్యవసాయ పరికరాలకు రైతులకు కావాల్సిన సబ్సిడీ కల్పించి తొడ్పాటు అందిచాలని మన అగ్రిటెక్ అధినేత పాషికంటి రమేష్ కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా మన అగ్రిటెక్ అందిస్తున్న సేవలను కలెక్టర్ అభినందించారు రైతులకు కావాల్సిన సబ్సిడీ విషయంలో కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏను మాముల మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ పెద్దలు, మార్కెట్ ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేయాలి

**రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**వచ్చే వానకాలం సీజన్ రాకకు ముందుగానే భద్రకాళి చెరువు పూడిక తీత పనులు పూర్తి కావాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం భద్రకాళి చెరువు పూడిక తీత పనులను వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె అర్.నాగరాజు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు పూడిక తీత పనుల వివరాలను కలెక్టర్, అధికారులు మంత్రికి వివరించారు. ప్రతి రోజు చెరువు పూడిక తీత పనులు కొనసాగు తున్నాయని, సోమవారం నుండి విద్యుత్ లైట్లను, తగినంత సిబ్బందిని ఏర్పాటు చేసి రాత్రి వేళలోనూ పూడిక తీత మట్టి తరలింపు ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య మంత్రి కి వివరించారు. పూడిక మట్టిని తీసుకుని వెళ్లి వచ్చే వాహనాలకు రెండు వైపులా అంతర్గత రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు ఉన్న మార్గం ద్వారా వాహనాల రాక పోకలకు ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా మరో మార్గాన్ని సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. చెరువు పూడిక తీత పనులు, అందుకు సంబంధించిన ఏర్పాట్లను సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్ మంత్రికి వివరించారు. జూ.. పార్క్ వైపు నుండి వచ్చే మురుగు నీరును భద్రకాళి చెరువులో చేరకుండా ప్రణాళికను రూపొందిస్తే బాగుంటుందని కుడా ఛైర్మన్ వెంకట్రాంరెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ చెరువులోకి మురుగు నీరు చేరకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బయటికి వెళ్లేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం నాటికి చెరువు పూడికతీత పనులు పూర్తయ్యే విధంగా అధికారులు ఎప్పటి కప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. చెరువు పూడిక తీయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కుడా పీవో అజిత్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలతో ఓఆర్ఎస్ఎల్ ప్యాకెట్లు పంపిణీ చేసిన ఎంపీడీవో వెంకటేశ్వర్లు

**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండలం :**సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఉపాధి హామీ పథకం లో జరుగుతున్న పనులను మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో క్షేత్రస్థాయిలోపరిశీలిస్తు కూలీలకు తగు సూచనలు ఇస్తున్నారు కొండపాక ఎంపీడీవో వెంకటేశ్వర్లు. దీనిలో భాగంగా గురువారం రోజు వెలికట్ట గ్రామ రైతు పురుషోత్తం పొలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి ఎండ తీవ్రత నుండి ఉపశమనం పొందడానికి ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ఎల్ ప్యాకెట్లను అందించాడు, ఎండల తీవ్రత చాలా ఎక్కువగా ఉన్నందున సరైన ముందు జాగ్రత్తలు తీసుకుంటూ పనులు చేయవలసిందిగా కోరాడు, పథకంలో భాగంగా 100 రోజులు నిండిన ప్రతి ఒక్కరికి మస్టర్లు నమోదు చేసుకుంటూ సరైన రికార్డు మైంటైన్ చెయ్యాలని, పనులు జరుగుతున్న ప్రదేశాల్లో ముందుగానే తాగునీరు లాంటి కనీస అవసరాలు సమకూర్చుకోవాలని, చేసే ప్రతి పని రైతులకు పనికొచ్చేలా, భూమి చదునుతోపాటు ఏవైనా ముఖ్యమైన పనులు కావాలనుకున్నప్పుడు నా దృష్టికి తీసుకొస్తే వాటి అమలుకు నేను సహకరిస్తానని తెలిపాడు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నరసింహులు, టి ఏ నాగార్జున, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభాకర్, భర్మ కొమరయ్య పాల్గొన్నారు

